తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

19 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 156

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

19 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 156

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పందెం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ సూచన

(తరంగాలు)-సంగారెడ్డి,

కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు.

-మిగతా 2 లో



## ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలిచ్చాం



- 50 రోజుల్లో రుణ మాఫీ చేశాం
- రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వెసం
- ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు
- పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు
- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు
- 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు
- రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ?
- రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి




పుణే,(తరంగాలు)

తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను

-మిగతా 2 లో



## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

- బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి
- రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,

బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది. దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను పరిష్కరించడంలో జాప్యం కారణంగా.. శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించకపోతే

-మిగతా 2 లో



## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు

వరంగల్,

వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు.

-మిగతా 2 లో

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ



- సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

(తరంగాలు)-న్యూఢిల్లీ,

మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో



## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

- జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు
- దుమారం రేపిన పత్రికా ప్రకటనలు

(తరంగాలు)-న్యూఢిల్లీ,

మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా

-మిగతా 2 లో

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా



(తరంగాలు)-హైదరాబాద్,

మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చు చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్ధరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం

-మిగతా 2 లో

- అలా చెబితే...వెంటనే పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కెటిఆర్ అనుచరులే పక్కా ప్లాన్ చేశారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు




హైదరాబాద్,(తరంగాలు)-

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది

-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

(మొదటి తరువాయి)

నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ొ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ొ% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం%ొ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%ొ% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం%ొ%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%ొ%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి%ొ% పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%ొ% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిండేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

(మొదటి తరువాయి)

లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్‌ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మగిసిన ప్రచార హోరు

(మొదటి తరువాయి)

ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్రమంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్యనాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాకరేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంకడతారో చూడాలి. మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా

(మొదటి తరువాయి)

డ్రామాలు ఆడతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బిఆర్‌ఎస్‌లో ఉన్నారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. ఆర్ఆర్ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు.ఓఆర్ఆర్ వల్లే ఆర్ఆర్ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. శ్రీశైలం క్షేత్రానికి రూ.7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కి.మీ మేర సింగిల్ పిల్లర్ ఫ్లై ఓవర్ ప్రాజెక్టు సాకారం అవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యారు, యాదాద్రి జిల్లాలో పర్యటించాలి.

## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు.

## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

(మొదటి తరువాయి)

మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన భవన నిర్మాణానికి రూ.32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది. హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాస్‌రోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ.50 కోట్ల నుంచి రూ.80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ.50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది.

## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

(మొదటి తరువాయి)

ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది.పంజాబ్ సచివాలయం.. ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడుతున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగతజీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపోయారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది. సచివాలయం వద్ద కారులో కూర్చుండి అధికారులతో మాట్లాడుతుండగా బెల్ట్ బాంబు రూపంలో మృత్యువు ఎదురుగా వచ్చింది. భద్రతా అధికారులు పక్కకు తప్పించేంతలో ఒక్కసారిగా విస్ఫోటనం జరిగి.. బియాంత్‌సింగ్‌తో పాటు ఎందరో ముక్కలుముక్కలుగా మారిపోయారు. ఈ దాడికి ప్రధాన కారకులైన జగతార సింగ్, బల్వంత్ సింగ్ రాజోనాలకు పంజాబ్ కోర్టు ఉరిశిక్ష విధించింది. మరో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది. అయితే, తర్వాత జగతార సింగ్ హైకోర్టును ఆశ్రయించగా.. జగతారకు కింది కోర్టు విధించిన శిక్షను జీవిత ఖైదుగా పంజాబ్ హైకోర్టు మారుస్తూ తీర్పునిచ్చింది. కానీ, బల్వంత్ సింగ్ శిక్షను హైకోర్టు సమర్థించింది. కాగా, 2019 లో గురుపూరబ్ సందర్భంగా బల్వంత్‌సింగ్ శిక్షను జీవిత ఖైదుగా కేంద్ర హోం శాఖ మార్చింది.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

(మొదటి తరువాయి)

హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.




# తెలంగాణ హై కోర్ట్ జడ్జి కి విన్నపం

-కాటా కుమారస్వామి


**చెన్నారావుపేట, నవంబర్ 18(తరంగాలు):** వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలంలోని జల్లి గ్రామ చెరువు శిఖం పై ప్రజలలో లీగల్ అవేర్నెస్ పెంచడం కోసం సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కాటా కుమారస్వామి ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టు జడ్జికి కి దరఖాస్తు చేశారు.పౌరుని హక్కులు భంగం కలిగినప్పుడు,ప్రశ్నించే తత్వం గొంతు ఆగకుండా సామాన్యునికి హైకోర్టులో కూడా డబ్బులు లేకుండా కేవలం లేఖ ద్వారా పూర్తి సాక్షాదారులతో ప్రభుత్వ అధికారులపై పిల్ చేసుకోవచ్చు అని,పిల్ అంటే ప్రజాప్రయోజనాల వాజ్యం హైకోర్టు ఆర్టికల్ 226 ప్రకారం ప్రతి పౌరునికి న్యాయం చేయాలని, సుప్రీంకోర్టు 1979 సంవత్సరంలో ప్రతి సామాన్యుల కోసం, ప్రభుత్వ అధికారులపై,ఎక్కువ మంది ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు, ప్రజల కోసం సొంత స్వార్థాలకు ఉపయోగించకూడదు.జల్లి రావికుంట చెరువు 23 ఎకరాల 15 గుంటల విస్తీర్ణం 110 సర్వే గల శిఖం భూమి 16 ఎకరాల 37 గంటల భూమిని ప్రభుత్వ అధికారుల సాయంతో శిఖం భూమిని అక్రమ పట్టాలు ప్రభుత్వ అధికారుల సాయంతో చేసిన పబ్లిక్ అథారిటీ పబ్లిక్ సర్వెంట్ అయినా ప్రజల కోసం ప్రజల పన్ను నుండి జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆస్తులు కాపాడే బాధ్యత చేజారినప్పుడు, ప్రజావాజ్యం హైకోర్టులో పిల్ వేయడం జరిగింది. ప్రతివాదులైన కలెక్టర్, వరంగల్



ఆర్డిఓ, నర్సంపేట ఎమ్మార్వో, చెన్నారావుపేట రిజిస్ట్రేషన్, కార్యాలయం నర్సంపేట ఇరిగేషన్, కార్యాలయం నర్సంపేట పబ్లిక్ సర్వెంటర్లపై గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని, రక్షించలేక ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, మత్స్యకారులు 100 కుటుంబాల జీవనధరమైన చెరువులో నీరును వ్యవసాయ పంట పొలాలకు లేకుండా చేసి, పశు వులకు నీరు లేకుండా, మత్తడిని కొల్లగొట్టి, సాగు చేసుకుంటూ అక్రమాలు చేస్తున్న, వారిపై అక్రమ పట్టాలు చెరువు శిఖంలో ఇవ్వడం,పబ్లిక్ అథారిటీ అయినా వరంగల్ కలెక్టర్ బౌండరీ పిక్ చేయకుండా రైతుబంధు మరియు క్రాప్ లోన్లు ప్రభుత్వ ఆదాయాన్ని రక్షించకుండా శికం భూమిని బై నెంబర్ల సహాయంతో అక్రమ పట్టాలు16 ఎకరాల 37 గుంటలు భూమిని డివిజన్ సర్వే ఇచ్చిన ప్రకారంగా సాక్షాదారులతో చెరువులో అక్రమ పట్టాలు జరిగాయని, చెప్పినప్పటికీ ఆర్డిఓ, ఎమ్మార్వో, ప్రభుత్వ శిఖం భూమి ఎవరు కబ్జా చేయలేదు. ఏ లాంటి రిజిస్ట్రేషన్లు కాలేదు అని సమాచార హక్కు చట్టం ద్వారా తప్పుడు లేఖ పంపడం జరిగింది.దాన్ని ఆధారంగా ఒక ఎకరానికి రెండు సర్వే నెంబర్లు ప్రభుత్వ సర్వే నెంబర్లు మరియు అమీనాబాద్ సర్వే నెంబర్లు గొలుసు కట్టు చెరువు, ఊర చెరువు, వరకు అక్రమ పట్టాలు అని రాస్తూ సాక్షాదారాలతో ప్రజా ప్రయోజనాలా వాజ్యం ఆపిల్ వేయడం జరిగింది. ప్రతి గ్రామాలలో ప్రతి మండలాలలో అవినీతి జరిగినప్పుడు, ప్రశ్నించి కోర్టులో కేసు వేయాలంటే డబ్బులు ఉండాలి అని ఆలోచన మానుకొని రాజ్యాంగంలో సామాన్యుల కోసం ప్రజాప్రయోజనాల కోసం పిల్ వేసుకోవచ్చు. ఎలాంటి రుసుము ఉండదు. ప్రజలలో లీగల్ అవిర్నెస్ పెంచడం కోసం మా ప్రయత్నం వరంగల్ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ప్రజా ప్రతినిధులు చేసినట్లు తెలిపారు.

# ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందె వెంకటేశ్వర్లు**



**చెన్నారావుపేట,నవంబర్ 18(తరంగాలు):** ఇందిరా గాంధీ మహిళా శక్తి ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని, నర్సంపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.నేడు (మంగళవారం) నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రధానమంత్రి, ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో మధ్యాహ్నం 2:00 గంటలకు జరిగే 10 నెలల ప్రజాపాలన విజయోత్సవ భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి దానసరి అనసూయ సీతక్క తో పాటు క్యాబినెట్ మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు,జిల్లా అధ్యక్షులు పాల్గొనున్నారు కావున అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# విద్యార్థిని ప్రాణం తీసిన పెన్నుల గొడవ



అనూష

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
పెన్నుల గొడవ ఒక బాలిక ప్రాణాన్ని బలితీసుకుంది. పల్నాడు జిల్లా నరసరావుపేట లోని ఓ కళాశాల హాస్టల్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన అనూష(16) కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. ఇటీవల హాస్టల్‌లో పెన్నులు కనిపించకుండా పోతుండటంతో నాలుగు రోజులుగా అనూషకు, ఆమె స్నేహితురాళ్లకు గొడవలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారం పరస్పర ఆరోపణలతో ఒకరినొకరు దూషించుకోవడం వరకు వెళ్లింది. ఈ పరిణామాల నేపథ్యంలో మనస్తాపానికి గురైన అనూష.. శనివారం ఉదయం 8 గంటల సమయంలో కళాశాల హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

**-జిల్లా అడిషల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేసిన**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్**



**సంగారెడ్డి,నవంబర్ 18(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేలమంది చదువుకుంటున్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి రావాల్సిన 175 కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్,ఎస్ఎఫ్ఐ నాయకులు రవి , సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి



**-మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్18(తరంగాలు):**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యం విక్రయించాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు.సోమవారం వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామంలో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రజా ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని,రైతులు దళారులను ఆశ్రయంచకుండా తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి అధిక రాబడిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మండల యూత్ నాయకులు కుల్ల యాకాంతం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి,రామ చంద్రారెడ్డి, యాకుబ్ రెడ్డి,గుంటి కుమారస్వామి,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలరావుపేటలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన..



**పాలేరు ఆర్సీ,నవంబర్ 18(తరంగాలు):**
రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలం జీళ్ళచెరువు పంచాయతీ శివారు గోపాలరావుపేట గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శంఖుస్థాపన చేశారు.ఉపాధి హామీ పథకం నుంచి జీళ్ళచెరువు గ్రామపంచాయతీకి రూ.30లక్షలకు గాను సీసీ రోడ్లు మంజూరు కాగా జీళ్ళచెరువు గ్రామానికి రూ.19.50లక్షలు, గోపాలరావుపేట గ్రామానికి రూ.10.50లక్షల చొప్పున సీసీ రోడ్లను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేశారు. కాగా గోపాలరావుపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీసీ రోడ్లు, డ్రైనేజీలను మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, నాయకులు ఇంటూరి పుల్లయ్య,పెంద్ర అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్,బత్తుల కన్నయ్య, ఇంటూరి ఉపేందర్,గాదే ఉపేందర్,బెల్లం మురళి, ఇంటూరి మదు,ఇంటూరి కొండయ్య,నలమల కృష్ణయ్య, యువజన నాయకుడు గోపి సింహాద్రి,పోటు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ మాదవచారి, తదితరులు పాల్గొన్నారు.

# మహావికాస్ ఆగడి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది





**-చంద్రపూర్ నియోజకవర్గ అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**చంద్రపూర్,నవంబర్ 18(తరంగాలు):**
మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ ఆగడి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చంద్రపూర్ నియోజకవర్గ అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రపూర్ నియోజకవర్గంలోని రాజీవ్ గాంధీ చౌక్ లో జరిగిన భారీ ర్యాలీ లో ముఖ్య అతిధిగా చంద్రపూర్ నియోజకవర్గ అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ చంద్రాపూర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ రామకృష్ణ పాల్గొని వారితో పార్టీ అభ్యర్థి విజయవకాశాల పై తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. నియోజకవర్గం లోని పలు ఏరియాల లో, కలియాతిరుగుతూ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ ని గెలిపించాలని ప్రజలను కోరారు. 20వ తారీకు జరిగే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి ప్రవీణ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని రామకృష్ణ కోరారు.అనంతరం పలు డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. చంద్రపూర్ నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లు కలిగిన బుద్ధిష్టులు,క్రైస్తవులు, ముస్లింలు,మాడీలు తదితర అన్ని వర్గాలు పూర్తి సహకారాన్ని అందిస్తున్నందుకు అబ్జర్వర్ డాక్టర్ రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమగ్ర కుటుంబ సర్వేని తనిఖీ చేసిన ఎంపిడిఓ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో సోమవారం రోజు ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని ఎంపిడిఓ జె రాములు నాయక్, ఎంపీఓ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులను సర్వే ఫారంలోని విషయాలను అడిగి తెలుసుకుని ఎన్యూమరేటర్లు పూర్తిస్థాయిలో పూరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు సంతోష, కోల మచ్చగిరి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్







**-తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**



**నల్గొండ ఆర్సీ,నవంబర్18(తరంగాలు):** సమాజంలో వెనకబడిన బలహీనవర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని,బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్ ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక,ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం,వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది.ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు ,సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని, ఇప్పటివరకు 5 విచారణలు పూర్తి చేయగా,ఇది 6 వదని అన్నారు. ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని చెప్పారు.బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ కమిషన్ పనిచేస్తుందని, బిసి కమిషన్ ఈ విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తుందని, బీసీలపై ఎక్కడైనా దాడులు జరిగినట్లయితే చర్య తీసుకునెందుకైనా బీసీ కమిషన్ వెనకాడదని తెలిపారు.రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయం అని,దీనివల్ల రాష్ట్రంలో జనాభాలో బిసి లు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలో కోటి 15 లక్షల పైచిలుకు కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించడం జరిగిందని,ఇందులో 87,000 మంది ఎన్యుమరేటర్లు ఇప్పటివరకు ఇండ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారని,సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పూర్తిగా పబ్లిక్ డొమైన్ లో పెట్టడం జరుగుతుందని చెప్పారు.అయితే ఈ సర్వేపై కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని,సమాజంలో వెనుకబడి,బలహీనంగా ఉన్న వారు ఎంత మందో తెలిస్తే మంచి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.సమాజంలో బలహీనంగా ఉన్న వారి అభివృద్ధి కోరుకునే వారికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70శాతం సర్వే పూర్తయిందని, నల్గొండ జిల్లాలో 5 లక్షల 4542 మంది కుటుంబాలకు గాను ఇప్పటివరకు 4 లక్షల ఇరవై వేల 954 కుటుంబాలను సర్వే చేసి 84శాతం సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు.అదేవిధంగా యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయా జిల్లాల యంత్రంగాలను అభినందించారు. సోమవారం నిర్వహించిన బహిరంగ విచారణ సందర్భంగా విశ్వకర్మ ,బ్రాహ్మణ, పూసల, రజక, కుమ్మర, కమ్మరి ,ఉప్పర అన్ని కుల సంఘాలు మజిలీస్, జమైతే ఇస్లాం ఇతర సంఘాల వారు వచ్చి వారి బాధలను, వారి కోరికలను విన్నవించుకున్నారని, రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాల పరిమితిలో బీసీ కమిషన్ బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ తొలగించాలని, ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, నాయి బ్రాహ్మణులను ఆలయాలలో ఉద్యోగులుగా గుర్తించాలని, బేస్త లను బీసీ ఏ నుండి ఎస్టీకి మార్చాలని, కుమ్మరులకు చెరువు మట్టిని ఉచితంగా ఇవ్వాలని, ముదిరాజులు, కుమ్మరి, బట్రాజ్ తదితర కులాలను బీసీ డీ నుండి ఏ కి మార్చాలని, రజకులను ఎస్సీలుగా గుర్తించాలని, పిచ్చకుంట్లను పూర్తిగా ఆ పేరు పిలవడం మానేసి వంశ రాజ్ గా మాత్రమే పిలవాలని విజ్ఞాపనలు వచ్చాయని వాటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, బిసి కమిషన్ పై ఎలాంటి అపనమ్మకం అవసరం లేదని ఆయన తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బిసి స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణన తలపెట్టిందని, అనాది కాలం నుండి బీసీలు వివక్షకు గురవుతున్నారని, కుల వృత్తుల వారు ఇబ్బంది పడుతున్నారని, కొంతలో మార్పు వచ్చినప్పటికీ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని, కులవృత్తుల వారు కులాలు చేయడం లేదని, దాంతో వారు ఉపాధి కోల్పోతున్నారని,వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని బీసీల అభ్యున్నతికి బి సి కమిషన్ కృషి చేయాలని కోరారు.ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి అఫిడవిట్ ఏర్పాటు చేయడంతో పాటు, జిరాక్స్ ,అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బీసీ కులాలు, ఉపకులాల సమస్యలను విని పరిష్కరించేందుకు ఇప్పటివరకు 5 జిల్లాలు తిరిగిన బీసీ కమిషన్ సంఘాలు, సభ్యులు, వ్యక్తులు అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ బీసీ కమిషన్ ప్రజల వద్దకు వెళ్లి బిసిల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం చాలా సంతోషమని అన్నారు.తన స్వాగతోపన్యాసం లో బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగరాదన్నదే బీసీ కమిషన్ బాధ్యతని, ఈ బాధ్యత నెరవేర్చడానికి తాము ఎంతైనా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే పట్ల ఉన్న అపోహలను విడనాడి ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. బీసీలలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని, సమాజంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ,దీంతో బీసీలకు మేలు చేసేందుకు అవకాశం ఉందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారుబీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిజాం అలీ, యాదాద్రి భువనగిరి ,సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ అధికారులు అనసూయ, యాదయ్య తో పాటు ,వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మిర్యాలగూడ లో రేషన్ డీలర్ల నియామకానికి గడువు పొడిగింపు

**-సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్లో ఖాళీగా ఉన్న 30 ప్రభుత్వ చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకం కోసం దరఖాస్తుల గడువు తేదీని పొడిగించనున్నట్లు సబ్-కలెక్టర్ కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన జారీ చేశారు.

**తాజా వివరాలు:** ఈ డీలర్ల నియామకం కోసం నవంబర్ 1, 2024న ప్రకటన విడుదల చేయగా, నవంబర్ 4 నుండి 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రకటించారు. అయితే, సమగ్ర కుటుంబ సర్వే మరియు వరి పంట కోతల పనుల కారణంగా చాలామంది దరఖాస్తుదారులు ఇప్పటివరకు అప్లై చేయలేకపోయారు.

**కొత్త గడువు:** దీన్ని దృష్టిలో ఉంచుకొని, దరఖాస్తుల గడువును నవంబర్ 25, 2024 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించామని, ఇకపై ఎలాంటి గడువు పొడిగింపు ఇవ్వబడదని కలెక్టర్ తెలియజేశారు.

**ప్రజలకు విజ్ఞప్తి:** సంబంధిత గ్రామ ప్రజలు ఈ అవకాశం ఉపయోగించుకొని, తమ దరఖాస్తులను మండల తహసీల్దార్ కార్యాలయాల ద్వారా లేదా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుల వద్ద ప్రకటనను పరిశీలించి సమర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

**ప్రతుల పంపిణీ:** ఈ ప్రకటనను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మరియు సబ్ కలెక్టర్ కార్యాలయ నోటీసు బోర్డులలో ప్రచారం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, మిర్యాలగూడ మరియు నాగార్జున సాగర్ శాసనసభ్యులకు కూడా సమాచారాన్ని అందజేశారు.తహసీల్దార్ కార్యాలయాలలో సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి.మిర్యాలగూడ ప్రజల శ్రేయస్సే మా ప్రథమ లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు.

## హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా మారగాని కృష్ణ నియామకం



**కేసముద్రం , నవంబర్ 18,( తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా కేసముద్రం స్టేషన్ కు చెందిన మారగాని కృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర న్యాయ సంబంధాల శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాదంగ్ పేట్, షాద్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లకు హైకోర్టు న్యాయవాదిగా ఆయన వ్యవహరించనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2005నుంచి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాద వృత్తి లో కొనసాగుతున్నారు. స్టాండింగ్ కౌన్సిల్ గా నియామకం కావడం పట్ల పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ నేతల పూజలు



**పాలేరు ఆర్సీ,నవంబర్18 ( తరంగాలు):** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం సంధర్భంగా రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంఫ్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ వంశీ, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పూజలు చేశారు. అర్చకులు చిలకమర్రి జనార్ధన్ చార్యులు ప్రత్యేకంగా స్వామివారికి అభిషేకం చేశారు. అందర్ని చల్లగా చూడాలని వేడుకున్నారు.దేవాలయం గురించి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి దేవాలయ అభివృద్ధికి సహాకరిస్తామని హామినిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, ఏఎంసీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు,నాయకులు కొండా మహిపాల్,గోపి సింహాద్రి,ఐతగాని నాగేశ్వరరావు,ఏ. లింగయ్య, ఎం ఉపేందర్, లక్ష్మినారాయణ, ఎం.సత్యనారాయణ, టి. లక్ష్మయ్య, గాదే ఉపేందర్, ఇంటూరి ఉపేందర్, ఇంటూరి మదు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బిక్షపతి భౌతిక దేహానికి భూక్య గోపాల్ నాయక్ నివాళి



**చెన్నారావుపేట,నవంబర్ 18(తరంగాలు):** చెన్నారావు పేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ బాబాయి చిన్న భిక్షపతి సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుని భౌతిక దేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తల్లపెల్లి నర్సయ్య గౌడ్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధ సుమన్, స్వామి,రాజు శివ,తదితరులు పాల్గొన్నారు.

## సీత రామాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా కోటి దీపోత్సవ కార్యక్రమం



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18 (తరంగాలు)** మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ లో గల సీత రామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పుష్కర మహోత్సవం లో భాగంగా సోమవారం సాయంత్రం స్వామి వారికి కోటి పుష్పార్చన మరియు కోటి దీపోత్సవ కార్యక్రమంను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు గొల్ల గోపు సాయిలు, ప్రధాన కార్యదర్శి ఇరువెంటి రవీందర్ లు మాట్లాడుతూ శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయము నిర్మించి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇట్టి కార్యక్రమాలను ఆలయ దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న ఈనెల 23న ఆలయ సంప్రోక్షణ కార్యక్రమంలో మరియు ఈనెల 24న మండ లార్చన,పడిపూజ,25 న శివ కేశవుల కళ్యాణం జరుపబడును,అదేవిధంగా ఈనెల 28 సామూహిక సత్యనారాయణ వ్రతాలు,30న సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం ఇట్టి కార్యక్రమాలను దాతల సహకారంతో నిర్వహిస్తు న్నాము,కావున మిర్యాలగూడ పట్టణ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్,గార్లపాటి ఉమాకర్ రెడ్డి,మందడి లక్ష్మమ్మ, మాధవరావు,జనార్ధన్, శ్రీనివాస్,సైదులు, గోవర్ధన్, ఆలయ కమిటీ సభ్యులు విష్ణు,సైదా చారి,సేవిత,కవిత, స్రవంతి, పద్మావతి,పావని తదితరులు పాల్గొన్నారు.

## జయముఖిలో ఉత్సాహంగా ప్రారంభమైన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు






**నర్సంపేట ఆర్సి,నవంబర్18(తరంగాలు ):**
నర్సంపేటలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్న జాతీయఫార్మసీ వారోత్సవాలను కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభించారు.జాతీయ ఫార్మసీ వారోత్సవాల 2024 యొక్క థీమ్ ఫార్మసిస్ట్ మీటింగ్ ద గ్లోబల్ హెల్త్ నీడ్ అనుగుణంగా ఈ వారం కార్యక్రమాలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని హితబోధ చేశారు.తదుపరి కళాశాల అధ్యాపకురాలు శ్వేత విద్యార్థినీ,విద్యార్థులచే ఫార్మసిస్ట్ ప్రతిజ్ఞ చేయించారు.ఆర్గనైజింగ్ కమిటీ విద్యార్థులు ఈ వారం రోజులపాటు నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రవాణా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





**జనగామ బ్యూరో, నవంబర్ 18(తరంగాలు):**
తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం తరిగొప్పుల, నర్మెట్ట మండలాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ,సమగ్ర కుటుంబ సర్వే తీరు ను మండల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వన్ భాష షేక్ సందర్శించి, పరిశీలించారు. ముందుగా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్ లను పరిశీలిస్తూ నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ రైతులతో మాట్లాడారు తేమ శాతం రాగానే ధాన్యాన్ని విక్రయించాలని జాప్యం చేయరాదన్నారు.సన్నాలు కొనుగోలు చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా మండల అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. తేదీని నిర్ణయించి సుమారు 15 మంది రైతుల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి, ధాన్యంకు సరిపడా వాహనాలను ఏర్పాటు చేసి సన్న రకం దాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలియ జేశారు.అనంతరం అదే గ్రామంలో జరుగు తున్న సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వే ను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. తదనంతరం నర్మెట మండల కేంద్రంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఓ పి ఎం ఎస్ అప్డేట్ చేసి వెంటనే తరలించాలన్నారు.నర్మెట మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి సర్వే తీరును పరిశీలించారు సర్వే వేగవంతంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. కలెక్టరు వెంట తరిగొప్పుల మండల తాసిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం రాములు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవళిక, నర్మెట్ట మండలం తాసిల్దార్ రామానుజాచార్యులు, ఎంపీడీవో అరవింద్ చౌదరి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,క్రిస్టియన్,ముస్లింలపై ఇంత కుల వివక్షతా...?

### -తక్కువ కులాలకు అపార్ట్మెంట్లో అద్దెకు ఇవ్వొద్దని వాచ్మెన్,అపార్ట్మెంట్ ఓనర్ ఇమామ్ పాషా కు నిర్వహకుడు కృష్ణారెడ్డి ఆదేశం
### -కరుణగిరి సమీపంలోని శ్రీ సాయి నిలయంలో అడ్డగోలు వ్యవహారం
### -పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా.సురేష్ నాయక్






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :**
రాజ్యాంగం అమలవుతున్న రోజుల్లోనూ కుల వివక్షత ఏ విధంగా ఉందో ఈ ఘటనను ఉదాహరణగా చెప్పవచ్చు... ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిస్టియన్, మైనారిటీలపై కుల వివక్షత నానాటికి పెట్రేగిపోతుండటం ఆందోళన కలిగిస్తుంది.ఓ ముస్లిం తన అపార్ట్మెంట్ ని ఎస్సీ ,ఎస్టీ ముస్లింలకు ఇవ్వద్దంటూ దాని నిర్వహకుడు కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపుతున్నాయి.ఇందుకు సంబంధించిన ఆడియో సంభాషణ సోమవారం వాట్సప్ గ్రూపులో చెక్కర్లు కొట్టడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే... ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి పంచాయతీ లో గల కరుణగిరి సమీపంలోని శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్లో అడ్డగోలు వ్యవహారం తాజాగా వెలుగు చూసింది.అందులోని 406 అపార్ట్మెంట్ ఓనర్ ఇమామ్ పాషా తన ఫ్లాట్ ను కిరాయి ఇచ్చేందుకు టు లెట్ బోర్డు పెట్టాడు.కాగా ఎస్టి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి కిరాయి కోసం అక్కడికి వెళ్ళాడు.వాచ్ మెన్ ని అపార్ట్మెంట్ రెంటుకు కావాలని అడిగాడు.దీంతో సదరు వాచ్మెన్ మీది ఏ కులం అని ఆ వ్యక్తిని అడిగాడు.సదరు వ్యక్తి తాను ఎస్టి కులానికి చెందిన వాడినని చెప్పడంతో సదర్ వాచ్మెన్ తమ నిర్వకులు కృష్ణారెడ్డి,శ్రీనివాసులు ఎస్సీ,ఎస్టీ,ముస్లింలకు ఫ్లాట్ రెంటుకు ఇవ్వద్దని చెప్పినట్టుగా తెలిపాడు.దీంతో సదరు వ్యక్తి అదే ఫ్లాట్లో ఉండే శరత్ అనే వ్యక్తి ద్వారా కృష్ణారెడ్డికి మాట్లాడించాడు.ఇదేం పద్ధతి మీరు ఎస్సీ,ఎస్టీ,ముస్లింలకు ఇంటిని ఇవ్వొద్దని చెప్పడం సరికాదని వాదించాడు.అయినప్పటికీ సదరు కృష్ణారెడ్డి అవును ఇవ్వడం కుదరదు ఏం చేసుకుంటావో చేసుకో అంటూ వ్యాఖ్యానించాడు.దీనిపై పోలీసులు, అధికారులు చర్యలు తీసుకొని ఇటువంటి ఘటనలు మరో మారు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందనేది స్పష్టంగా కనిపిస్తుంది.కుల వివక్షత చూపించడం సరికాదు,వివిధ కులాలు,మతాలు,విభిన్న ప్రాంతాల ప్రజలు కలిగిన ప్రజాస్వామ్య దేశంలో ఇంకా కుల వివక్షత పొడచూపుతూనే ఉండడం బాధాకరమని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ అన్నారు.అపార్ట్మెంట్ సాక్షిగా చోటు చేసుకున్న కుల వివక్షత ఘటన సరికాదన్నారు.ముస్లిం ఓనర్ ని ఓ అగ్రకులస్తుడు బెదిరించి ఎస్సీ ,ఎస్టీ,ముస్లింలకు ఇవ్వద్దని హుకుం జారీ చేయడం హేయమైన చర్య అన్నారు. దయచేసి ఇలా కుల వివక్షత చూపించి ఎస్సీ, ఎస్టీ, ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యవహారాలను ఆపాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనను పోలీసులు సుమోటోగా తీసుకొని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వీఆర్వో బిక్షపతి కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ




**కేసముద్రం , నవంబర్ 18,(తరంగాలు)**
కేసముద్రం విలేజ్ కి చెందిన వెంకన్న,(కీ.శే సత్యం),వీఆర్వో బిక్షపతి ల మాతృమూర్తి జవ్వాజి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట కీర్తి సుధాకర్ ఉట్కూరి రాజు, జనగాం వెంకట్,సముద్రాల మల్లయ్య,కీర్తి రజిని, డొనికల రాజు,రవి జగదీష్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి 50వేల 116 రూపాయల విరాళం



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(తరంగాలు):**
మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం బైపాస్ వైస్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం కోసం గార్లపాటి వెంకటేశ్వర్లు, ఆశలత దంపతులు ?50,116/- విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా గుడి కమిటీ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, గార్లపాటి దంపతుల త్యాగం స్ఫూర్తిదాయకం. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో దాతల కుటుంబానికి సర్వత్రా శ్రేయస్సు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, నాయకులు, సైదిరెడ్డి, ఎయిర్టెల్ అశోక్,టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.విరాళం అందించిన గార్లపాటి వెంకటేశ్వర్లు దంపతుల సేవా స్ఫూర్తి భక్తులందరికీ ఆదర్శప్రాయమని కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

### -రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
పాల్వంచ దమ్మపేట సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని,స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ ఈ నెల 19 వ తేదీన జరగనున్నదని,ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు.పాల్వంచ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.... జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ తోపాటు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కర్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నా రా య ం ణ రా వు , యర్రంశెట్టి మధు సూదనరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కొమర్రాజు విజయ్, ఎస్.కె. చాంద్ పాషా,వాసుమల్ల సుందర్ రావు, పెంకె శ్రీను, పులి సత్యనారాయణ, మస్నా శ్రీను, పైడిపల్లి మహేష్, పాకలపాటి రోశయ్య చౌదరి, ఒలపల్లి రాంబాబు, ఉండేటి శాంతివర్ధన్, ఎస్.భార్గవ్, బాబూ నాయక్, శనగ రామచందర్ రావు, అడ్వకేట్ సంజీవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చిప్పకూడు తినడం ఖాయం





**-కేటీఆర్ ను హరీష్ రావు భయం వెంటాడుతుంది.**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**
**-సన్న రకాల వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం**
**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జఫర్గడ్, నవంబర్ 18(తరంగాలు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తొందరలోనే చిప్పకూడు తినడం ఖాయమని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్గడ్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్న రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వడంతో రైతులు నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీట వేసి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న రకాల వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వడంతో రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. స్వయంగా రైతులు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందించిన బోనస్ వివరాలను చెబుతూ ఉంటే సంతోషంగా ఉందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు పనికట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కైనా 500 బోనస్ ఇచ్చినట్టుగా నిరూపిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని అన్నారు. ఇప్పుడు జఫర్గడ్ వేదికనుండి కేటీఆర్ ని సూటిగా ప్రశ్నిస్తున్నాను మా పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందించింది. మీరు అన్న మాటకు కట్టుబడి రాజీనామా చేస్తారో లేదో ఆలోచించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కాంగ్రెస్ ఏడాది పాలనలో 10 ఏళ్ల అభివృద్ధి చూపాలని అనడం బీఆర్ఎస్ నాయకుల మూర?త్వమే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అధికారం కోల్పోయిన అక్కస్సుతో బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయల పంట రుణమాఫీ చేసామన్నారు. డిసెంబర్ నెలలో ఆధార్ కార్డు రేషన్ కార్డు సరిగా లేని, పేరు తప్పుగా నమోదైన, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తాం అన్నారు. 2 లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న వారికి కూడా 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రాబోతున్నాయని వెల్లడించారు. కేటీఆర్ ను హరీష్ రావు భయం వెంటాడుతుందన్నారు. జైలుకు వెళ్తాను అన్న భయం కంటే వాళ్ళ బావ హరీష్ రావు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. హరీష్ రావు వేగంగా ప్రజల్లోకి వెళు_న్నాడు, నా పరిస్థితి ఏంటి అనే భయంతోనే తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. అధికారం కోల్పోయిన అక్కసుతో ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ లు రాష్ట్ర ప్రభుత్వానికి, రైతు సంక్షేమానికి, పేద వర్గాల సంక్షేమానికి మంచి సలహాలు ఇవ్వాలని అవి స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం అన్నారు. శిథిలావస్థలో ఉన్న జఫర్గడ్ పి ఎ సి ఎస్ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పిఎసిఎస్ బిల్డింగ్ నిర్మాణ పనులకు కోటి రూపాయలు మంజూరు ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో రైతుల పండించిన పంటకు మద్దతు ధర లభించాలని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూనే సన్నాలకు 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం పైన నమ్మకం ఉంచి ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కూడా తీసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం లో నూతన కార్యదర్శిగా ఎన్నికయిన టి యు డబ్ల్యూ జె(టీజేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బొల్లం శ్రీనివాస్ (సాక్షి బ్యూరో)కోశాధికారిగా ఎన్నికైన టీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు (టీబిన్యూస్ బ్యూరో)కి యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి చిర్రా రవి అభినందనలు తెలియజేశారు. సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినటువంటి ఇంటి స్థలం అందివ్వడంలో కీలక భూమిక పోషించాలని ఆదినారాయణ సూచించారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇప్పించే వరకు టి యు డబ్ల్యు జే(టి ఎఫ్ జె) అండగా ఉంటుందని ఆదినారాయణ అన్నారు. సొసైటీ కార్యవర్గం లో నూతనంగా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన పాపారావు కి టీయూడబ్ల్యూజే పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.

## స్కూళ్ల టైమింగ్స్ మార్పు.. కొత్త షెడ్యూల్ ఇదే.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** రాష్ట్రంలో ప్రస్తుతం ఉ.9 గం. నుంచి సా.4 గం.వరకు స్కూళ్లు నడుస్తుండగా దాన్ని సా.5 గం. వరకువిద్యాశాఖ పొడిగించింది. ఈనెల 25-30 వరకుకొత్త టైమ్టుబుల్ను తొలుత ప్రతి మండలంలోని 2 బడుల్లో అమలు చేయనుంది. దీని ప్రకారం ఉదయం,మధ్యాహ్నం ఇచ్చే బ్రేక్ సమయాన్ని 5 ని. చొప్పున,భోజన విరామాన్ని 15ని. పెంచారు. ఉ. తొలి పీరియడ్5ని. పెంచి 50ని. చేశారు. తర్వాతి 3 పీరియడ్లను కూడా 5ని. చొప్పున పెంచి 45ని. చేశారు.



సంగారెడ్డి కంది జైల్లో ఉన్న లగచర్ల గిరిజన రైతుల విచారణకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబెర్ జాటోత్ హుస్సేన్ నాయక్ గారిని కలసి స్వాగతం పలికి గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారికి కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్, జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రాథోడ్,దినేష్ నాయక్,రాజు నాయక్ జగన్ లు పాల్గొన్నారు

## మండల రెవెన్యూ అధికారి నూతక్కి సురేష్ ని ఘనంగా సన్మానించిన న్యాయవాది నూతక్కి తారా సింగ్.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** నందిగామ మండల రెవిన్యూ అధికారి అయిన, నూతక్కి సురేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి,ఘనంగా సత్కరించిన నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది నూతక్కి తారా సింగ్ గారు. ఈ సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు , మాజీ ఏపీపీ నంద్రు శ్రీరామమూర్తి , నందిగామ జిల్లా పరిషత్ విద్యా కమిటీ చైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు, వేల్పుల స్వామి , మాడుగుల స్టాలిన్ , వేల్పుల ప్రభాకర్ రావు , కామా ప్రేమచందు , మంగళపూడి ముక్తేశ్వర రావు( సన్నీ) , తుల్లూరి విశ్వేశ్వరరావు ,జననేత్రం న్యూస్ ప్రతినిధి వేల్పుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కాలానికి అనుగుణంగా రైతులు వ్యవసాయం చేయాలి

**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**





**కేసముద్రం,నవంబర్ 18,( తరంగాలు)** వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు ఐక్యత ముఖ్యమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కల్వల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం (రావెప్ 2024-25) లో భాగంగా అన్నదాత రైతు పొదుపు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం సహకారంతో నిర్వహించిన రైతు సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులందరూ పట్టుదల, క్రమశిక్షణ, ఐక్యమత్యంతో శ్రమించాలని, పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ప్రస్తుతం రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను తప్పనిసరిగా అవలంబించాలని సూచించారు. గతంలో ఇంటికి, ఆరోగ్యానికి అవసరమైన ప్రతి ఒక్క పంట పండించుకునే వారమని, ప్రస్తుతం అలాంటి పంటలు గాని విధానాలు గాని లేవని విచారం వ్యక్తం చేశారు. కనీసం రైతులకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించిన రైతులు అంతగా ఆసక్తి చూపకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు కోసం నిర్మించిన రైతు వేదికలను సైతం రైతులు తమ అభివృద్ధికి ఉపయోగించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనలు మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మాలతి, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు గత మూడు నెలలుగా వివిధ గ్రామాల్లో రైతులతో మమేకమయి వారి అనుభవాలను మెరుగుపరుచుకున్నారని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల సమన్వయకర్త మాలతి అన్నారు. విద్యార్థులకు అండగా ఉంటూ సహకరించిన ప్రతి హోస్ట్ రైతులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ బలరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వాతి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ కిషోర్ కుమార్, డాక్టర్ ఈ రాంబాబు, బి క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, ఏ ఈ ఓ లు లావణ్య, రాజేందర్, అన్నదాత రైతు సంఘం బాధ్యులు ఆకుల సుధాకర్, చింతనూరి రమేష్, సామల రమేష్, పెరటి వెంకట్రామ్ నరసయ్య, కూన శ్రీను, కొంతం శ్రీనివాస్, గండి శ్రీనివాస్, లక్కాకుల మల్లయ్య, బోడకుంట్ల వేణు, పులిగిల్ల గుట్టయ్య, సేంద్రియ వ్యవసాయ సాగు రైతులు గంట దామోదర్ రెడ్డి, పెండెం వెంకన్న, బొబ్బల యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టీను కుల సంఘం హక్కుల పోరాట సమితి జిల్లానూతన కమిటీఎన్నిక

**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(తరంగాలు)** మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగేల్లి కృష్ణయ్య, రాష్ట్ర కన్వీనర్ నాగేల్లి నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేల్లి పెంటయ్య ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గా నాగేల్లి నాగయ్య, ఉపాధ్యక్షులుగా నాగేల్లి నగేష్, కన్వీనర్ దర్శనం గోపి, ప్రధాన కార్యదర్శిగా నాగేల్లి వెంకన్న, ముఖ్య సలహాదారిగా నాగేల్లి సోమయ్య, మహిళా మండల అధ్యక్షురాలుగా దర్శనం మల్లమ్మ, కోశాధికారిగా దర్శనం నాగరాజు, కార్యవర్గ సభ్యులు పొన్నాల నరేష్, ఇటుకల ఎల్లమ్మలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాస్టిన్ కులాన్ని గవర్నమెంట్ వారు అన్ని విధాలుగా నిధులు ఏర్పాటు చేయాలని, విద్యా వైద్య రంగాలలో అవకాశాలు ఏర్పాటు చేయాలని, మా కులాన్ని చట్టసభల్లో గుర్తించి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, గురుకుల పాఠశాలలో మా పిల్లలకు అవకాశాలు కల్పించాలని, చట్టసభల్లో ఐదు సీట్లు కేటాయించాలని, పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఖమ్మం జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం జిల్లాలో సోమవారం రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు,పలు ఆహార తయారీ కేంద్రాలు,అల్లం వెల్లుల్లి స్టోరేజ్,విక్రయ కేంద్రాలు,స్వీట్ తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి, పి.స్వాతి, పి.మనోజ్ కుమార్,బి.రతన్ రావులతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలో రిక్కా బజార్ లోని మ్యాజిక్ అల్లం, వెల్లుల్లి తయారీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు జరపగా, తనిఖీల్లో పలు ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ లేకుండా తయారీ, స్టోరేజ్,విక్రయ యూనిట్ చట్ట బద్ధమైన లైసెన్స్ లు లేకుండా బిజినెస్ జరుపుతున్నందున,అల్లం వెల్లుల్లి మిశ్రమాల యొక్క బాటిల్స్ పై లేబుల్ లోపాలు బ్యాచ్ నంబర్, ఎఫ్ ఎస్ సి ఐ లోగో తయారీ,రీప్యాకింగ్,చిరునామా సరైన వివరాలు లేనందున,నిర్వహణ లోపాలు నిల్వ ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటం, అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను డిటర్జెంట్లు, ఫినాయిల్ వంటి రసాయనాల పక్కనే నిల్వ చేయడం వల్ల అల్లం వెల్లుల్లి తినే ఆహార పదార్థాలు డిటర్జెన్సీ ఫినాయిల్ వంటి కెమికల్స్ తో క్రాస్ కంటామినేషన్ జరగడం,అది నకిలీ పేస్ట్ అని అనుమానం,పేస్ట్‌లో దుర్గంధం ఉండటం, అతి తక్కువ ధరకు రిటైలర్లకు విక్రయం చేయడం,తద్వారా నాణ్యతా లోపాలు,కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ గా అనుమానించి నమూనాలు సేకరించి,లక్ష 32 వేల విలువగల 960 కేజీల అల్లం, వెల్లుల్లి మిశ్రమాన్ని సీజ్ చేయడం జరిగింది.సేకరించిన నమూనాలను పరీక్ష కోసం ప్రయోగశాలకు పంపిస్తున్నామని అధికారులు తెలిపారు.చర్చ్ కాంపౌండ్ లో గల విజయలక్ష్మి పిండి వంటలలో పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదిలో ఆహార పదార్థాలు తయారు



చేయడం,క్యాన్సర్ కారకాలైనటువంటి రసాయన రంగులను అధిక మోతాదులలో స్వీట్లలో ఉపయోగించడం,బ్యాచ్ నెంబర్ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, లైసెన్స్ నెంబర్ లేనటువంటి 6,550 రూపాయల విలువ గల మిస్ బ్రాండెడ్ పిండి వంటలను,పచ్చళ్లను,ఇతర దుమ్ము, ధూళి అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న ఆహారాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసి,పలు అనుమానిత శాంపిల్లను సేకరించి పరీక్ష నిమిత్తం తరలించడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందుకు గాను వారికి నోటీసులు,ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయడం జరిగింది.అలాగే మయూరి బజార్లో గల హరి స్వీట్ హౌమ్ లో తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో తయారీ నిర్వహించడం, అధిక మోతాదులో రసాయన రంగులను వాడడం, ఎక్స్పైర్ కలర్ స్పేస్ టాపింగ్ క్రీమ్స్, మిల్క్ మిస్టర్ క్రీమ్, ఇతర పదార్థాలు సుమారు 6950 రూపాయలు ఆహార పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసి ఫుడ్ సేఫ్టీ ఆక్ట్ చట్టానికి విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నందుకుగాను నోటీసులు జారీ చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆహార నాణ్యత, ఆహార పరిరక్షణ మీద తీవ్ర హెచ్చరికలు చేశారు.ఖమ్మం పట్టణంలోని కొందరు వ్యాపారులు తాము తయారుచేసి, విక్రయించే ఆహార పదార్థాలలో అధిక మోతాదులో రంగులు వినియోగించడం, అనారోగ్యకరమైన పరిసరాలలో ఆహార పధార్థాలు తయారు చేయడం, ప్రమాదకరమైన రంగులను ఉపయోగించడం,గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం,మిస్ బ్రాండింగ్ ఐటమ్స్ ని కొంతమంది అవగాహన లేక అది తక్కువ సమయంలో అధిక లాభార్జన కోసం ఆహారాన్ని కల్తీ చేయడం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని గుర్తించారు.ఇంకా ఆహార తయారీలో కీటకాలు, దుమ్ము, బూజు వంటి నాణ్యతా లోపాలున్న ముడి పదార్థాలను ఉపయోగించడం, వంట నూనెలను పదేపదే మరిగించడం వంటి చర్యలు అల్సర్, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల వ్యాప్తికి దారితీసే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో,ఆహారం విక్రయించే వ్యాపారులు ప్రజలకు సురక్షిత ఆహారం అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు పాటించని,అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తేల్చిచెప్పారు.ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని, వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి.జ్యోతిర్మయి,టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది.

## చిత్రలేఖనం,ఉపన్యాసపోటిల్లో ప్రతిభ చాటిన ఉప్పరపల్లి విద్యార్థులు

**–వరంగల్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి శ్రీజ,చిత్రలేఖనంలో ద్వితీయ బహుమతి పొందిన కళ్యాణ్ కృష్ణ..**



**చెన్నారావుపేట,నవంబర్ 18(తరంగాలు):**
చిత్రలేఖనం,ఉపన్యాసపోటిల్లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.దీవెన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి హై స్కూల్ విద్యార్థులకు మత్తుపదార్థాల వినియోగం– అనర్థాలపై నిర్వహించిన పోటీలలో ఉపన్యాస పోటీల్లో వరంగల్ జిల్లా ప్రథమ బహుమతిని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి శ్రీజ పొందారు.గైడ్ టీచర్లు బాలాజీ రావు, సుందర్ విద్యార్థులు శ్రీజ కళ్యాణ్ కృష్ణ లను అభినందించిన హెచ్ఎం,ఉపాధ్యాయులు గైడ్ టీచర్ గా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు వ్యవహరించారు.చిత్రలేఖనం పోటీలలో వరంగల్ జిల్లా ద్వితీయ బహుమతిని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి కళ్యాణ్ కృష్ణ గెలుపొందారు. గైడ్ టీచరుగా బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు జి సుందర్ వ్యవహరించారు. దీవెన ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంగళ మురళి గారు ఫలితాలను ప్రకటించారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల చేతులమీదుగా సర్టిఫికెట్లు, జ్ఞాపిక, బహుమతులను త్వరలో బహుకరించనున్నారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ ,రాష్ట్ర ,జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలలో బహుమతులు సాధించడం పట్ల హెచ్ఎం జయ ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు.విద్యార్థి శ్రీజ , కళ్యాణ్ కృష్ణ మరియు గైడ్ టీచర్ బాలాజీ రావు, సుందర్ లను హెచ్ ఎం జయతో పాటు ఉపాధ్యాయులు ఎస్సునీత,రాగిశశిధర్ ,కె.సంతోష్ కుమార్, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి,కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.

## 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
జోగులాంబ గద్వాల జిల్లా: ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో. .మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి ఓ వ్యక్తి నుంచి 50,000 రూపాయల లంచం తీసుకుంటూ.. ఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్ గా అధికారులకు పట్టుబడిన ఇటిక్యాల మండల పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..




# సఖిజాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో 1200(వందల)
# నిరుపేద కుటుంబాలకు చేయూత పోస్టర్ ఆవిష్కరణ

**–నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సఖి జాతీయ మహిళా మండలి సెంట్రల్ ఆఫీసులో 1200 కుటుంబాలకు సేవ చేసిన పోస్టర్ ను సోమవారం సఖి పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.సఖి జాతీయ మహిళా మండలి పదివేల పోస్టర్లను ప్రింటింగ్ చేయడం జరిగింది.ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే దృక్పదముతో సఖీ జాతీయ మహిళా మండలి ముందుకు పోతుంది.సఖి జాతీయ మహిళా మండలి దారిద్ర రేఖకు దిగువున ఉన్న వారిని, వికలాంగులను, వితంతువులను,వృద్ధులను,అనాధ బాల, బాలికలను ఆదుకోవడం జరుగుతుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ సూచించారు. నవంబర్ 25వ తారీఖున ఖమ్మం చెరుకూరి తోటలో వనభోజనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.28వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసాము.డిసెంబర్ 9వ తారీఖున విశాఖపట్నంలో వనభోజనాలను ఏర్పాటు చేసాము. హైదరాబాదులో వనభోజనాలు కూడా పూర్తి చేసాము అని అన్నారు.సఖీ జాతీయ మహిళా మండలి




మహిళల యొక్క సంస్కృతి,ఆచారాలను పాటిస్తూ ముందుకు పోతుందని, ఏ పండగలు వచ్చినా,ఏ ఆచార సాంప్రదాయాలు వచ్చిన సఖీ జాతీయ మహిళా మండలి పాటిస్తూ ముందుకు పోతున్నది .1200 కుటుంబాల నుండి ,12 వేల కుటుంబాలకు ,12 లక్షల కుటుంబాలకు,12 కోట్ల కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేరుకోవాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో అనిక గౌరీ,రాయల సంధ్య,దిరిశాల ఉమా,రణబోతుల ఉమా, వినగాల పద్మావతి, మహేశ్వర పు మాధవి, సిహెచ్ నాగమణి,బాసు పంగు రమాదేవి,సిరిపాల నాగమణి, సుబ్బకోటి రేణుక,ఖమ్మంపాటి కమల,జీత్ లక్ష్మి, జీత్ సంగీత, కాకుమాను శ్రీలక్ష్మి,ఊటుకూరు సింధు,కేశవపట్నం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు వింటూ..అభయమిస్తూ

**–క్యాంపు కార్యాలయంలో వినతులు స్వీకరించిన ఎంపీరఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
తనను కలవడానికి వచ్చిన ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ.. వారి అర్జీలు స్వీకరిస్తూ..సమస్యలు వింటూ.. వాటిని పరిష్కరిస్తామని చెబుతూ..అండగా నిలిచారు.ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.సోమవారం ఉదయం నుండి నుంచి రాత్రి వరకు క్యాంపు కార్యాలయంలో..ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులను కలుసుకున్నారు.ఈ సందర్భంగా.. పలువురు వివిధ సమస్యలను వివరించగా.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అభయమిచ్చారు.ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి.. ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,పలువురు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి

**–ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేసిన..**
**–ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య**

**నర్సంపేట ఆర్సీ,నవంబర్18(తరంగాలు):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న దళితులకు ఇచ్చిన హామీ మాత్రం అమలు కాలేదని జిల్లా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధు కు బదులుగా అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హులైన దళితులకు 12 లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించిన సందర్భంలో




ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, నమిండ్ల స్వామి, క్లేమెంట్ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల పెల్లి ఉప్పలయ్య నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నమిండ్ల క్లేమెంటు మాట్లాడుతూ ప్రతి దళితుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావడానికి పూర్తి స్థాయిలో పనిచేసినారు మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షలు మంజూరు చేయించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున సీఎం కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు బాబురావు, గుండెల్ని రవి,పులి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

## ఏపీ అసెంబ్లీలో ఆరు ప్రభుత్వ బిల్లులకు ఆమోదం.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లు-2024కు ఆమోదం. ఏపీ మున్సిపల్ చట్ట సవరణ బిల్లు-2024కు ఆమోదం. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ సవరణ బిల్లు-2024కు ఆమోదం. ఏపీ ఆయుర్వేదిక్, హెూమియో పతిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లుకు ఆమోదం. ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు-2024కు ఆమోదం. ఏపీ కోఆపరేటివ్ సొసైటీస్ సవరణ బిల్లు-2024కు ఆమోదం.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
రాష్ట్రం లోని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేసారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సి పి ఐ ) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక సి పి ఐ నాయకులు పాత మునిసిపల్ కార్యాలయం లో ఉన్న సచివాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ని వెంటనే అమలు చేయాలని కోరారు. నగరాల్లో, పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తానని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే పెరిగిన ధరలు కారణంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా అసంపూర్తి గా ఉన్న టి డ్కోఇళ్ళు, జగనన్న కాలనీలలో నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజీ, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, సీనియర్ నాయకులు భోగ్యం నాగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ..



**తరంగాలు/సంగెం**
సంగెం మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మేకల దూడయ్య, దుడ్డు కొమురయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మొదల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి కల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అనువిధాల ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పరామర్శించిన వారు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏపీకి మరో అల్పపీడనం.. ఈ జిల్లాల్లో వర్షాలు!

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈనెల 23న అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది పశ్చిమ వాయువ్యంగా పయనిస్తూ తుఫానుగా మారే ఛాన్సుందని, ఈనెల 26 లేదా 27 నాటికి శ్రీలంకకు ఉత్తర దిశగా వస్తుందని అంచనా వేసింది. దీని ప్రభావంతో రాయలసీమలోని అన్ని జిల్లాలు, దక్షిణ కోస్తాలోని నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# మోదీజీ ఎరుపంటే ఎందుకంత భయం?





**-మీ రక్తం ఎరుపే కదా..**
**-ఆదానీ,అంబానీ,ప్రధాని ఒక్కటై దేశాన్ని లూటి చేస్తున్నారు**
**-దేశానికి,మహారాష్ట్రకు ప్రమాదకారిగా బీజేపీ మారింది**
**-మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమిని గెలిపిస్తే తెలంగాణ తరహాలోనే గ్యారెంటీలను అమలు చేస్తాం**
**-మహారాష్ట్ర ఎన్నికల చివరి రోజు ప్రచారంలో మంత్రి సీతక్క విస్తృత ప్రచారం**

**చంద్రపూర్,నవంబర్18(తరంగాలు):**
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పొరుగున ఉన్న బల్లార్షా,చంద్రపూర్ , రజురా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. సోమవారం కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి విస్తృతంగా పర్యటించారు.రాజూర కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ భారీ బహిరంగ సభ లో ప్రసగించారు.కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ దోటే ను మరో సారి ఆశీర్వదించాలని కోరారు.బీజేపీ కేంద్ర, మహారాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను మంత్రి సీతక్క ఎండగట్టారు.దేశానికి, మహారాష్ట్రకు ప్రమాదకారిగా




బీజేపీ మారిందని హెచ్చరించారు. కుటుంబాలను, పార్టీలను, సమాజాన్ని చీలుస్తూ విద్వంస రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందని వెల్లడించారు. కులం,మతం, వర్గం పేరుతో ప్రజలకు చీల్చుతూ..ఆదానీ, అంబానీ, ప్రధాని ఒక్కటై దేశాన్ని లూటి చేస్తున్నారని మండిపడ్డారు. దోపిడి సొమ్మును ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న బీజేపీకి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాల్లో కేంద్రంలో, మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిన మేలు శూన్యమని సీతక్క తెలిపారు. రూ.400 ఉన్న వంటింగ్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 పెంచిన ఘనత బీజేపీ సొంతమని ఎద్దేవ చేసారు.నిత్యవసరల వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని గుర్తు చేసారు.ప్రజల భారాలని గుర్తించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారేంటీలను అమలు చేస్తోందని వెల్లడించారు. గృహిణుల వంటింటి భారన్ని తగ్గించేందుకు రూ.500 కే సిలిండర్ ఇస్తున్నట్లు తెలిపారు. పంటరుణ మాఫీ, 200 యునిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,పంట బోనస్...ఇలా ఎన్నో పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమిని గెలిపిస్తే తెలంగాణ తరహాలోనే గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా, సరిహద్దులో గల మహారాష్ట్ర గ్రామాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

### మోదీజీ ఎరుపంటే ఎందుకంత భయం?

ప్రధాని నరేంద్ర మోదీ కి ఎరుపంటే ఎందుకంత భయం అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ.. ఎరుపు రంగు కవర్ తో ఉన్న రాజ్యాంగ పుస్తకాన్ని చూపిస్తే ప్రధానికి భయం దేనికని ప్రశ్నలు సంధించారు. ప్రధాన నరేంద్ర మోదీ రక్తం కూడా ఎరుపు రంగులో ఉందని..ఎరుపు రంగు అంటే బెదిరిపోవాల్సిన అవసరం లేదన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అందరికి జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కును, మతస్వేచ్ఛను కల్పించిన రాజ్యంగాన్ని మార్చడం అంటే ప్రజల జీవించే హక్కును కాలరాయడమే అన్నారు. అందుకే రాజ్యంగాన్ని కాపాడుకోవాలన్న సందేశంతో రాహుల్ గాంధీ రాజ్యంగ రక్షణ యాత్ర చేస్తుంటే మోదీ,బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని సీతక్క పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా రాజ్యంగాన్ని కాపాడుకోవాలని మంత్రి సీతక్క కోరారు .

# బిఆర్ఎస్ ప్రముఖులతో కలిసి ఢిల్లీలో పలు కమిషన్స్ కు లగచర్ల బాధితుల ఫిర్యాదు









**-పాల్గొన్న పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర...**



**ఢిల్లీ, నవంబర్ 12(తరంగాలు):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులు పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల, ఎస్సీ,ఎస్టీ,మహిళా కమిషన్స్ కు లగచర్ల బాధితుల పక్షాన వినతిపత్రాలు సమర్పించారు.తెలంగాణలోని వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల పరిసర గ్రామాలు, గిరిజన తండాలలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా కూడా ప్రభుత్వం బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటున్నదని సోమవారం కమిషన్స్ కార్యాలయాలను సందర్శించి బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు.ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి,దామోదర్ రావు,మాజీ ఎంపీ మాలోతు కవిత,ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ విజయభారతి,ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా,ఎస్టీ కమిషన్ సభ్యులు నిరుపమ్ చక్మా, మహిళా కమిషన్ అధికారులను కలిసి బాధితుల కు అన్యాయం జరుగకుండా,నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు.భూములు ఇవ్వడానికి తాము సిద్ధంగా లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు పోలీసుల చేత భయపెట్టిస్తున్నారని, మగవాళ్లను అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేసి జైల్లో పడేశారని, బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నామని గిరిజనులైన బాధిత మహిళా రైతులు ఆ యా జాతీయ కమిషన్స్ దృష్టికి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ ఎంపీలు రవిచంద్ర,సురేష్ రెడ్డి,దామోదర్ రావు,మాజీ ఎంపీ కవిత,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఐపీఎస్ మాజీ అధికారి ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మీ,మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ కుమార్, హరిప్రియ హరిసింగ్ నాయక్, పార్టీ ప్రముఖులు తుల ఉమ, రాంచందర్ నాయక్,రూప్ సింగ్ తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ,పి.శ్రీనివాస్ రెడ్డి,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు.బోనకల్ మండలం మొటమర్రి గ్రామానికి చెందిన మరీదు వెంకన్న తమది చాలా నిరుపేద కుటుంబమని,తన పాప చదువుకు ఆర్థిక భారం అవ్వకుండా మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆరవ తరగతిలో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ., బీసీ సంక్షేమ అధికారికి రాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన ఎస్.కే. పాషా తాను ఎం.ఎల్.టి, డిప్లొమా ఇన్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ చదువుకున్నానని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ కాలనీకి చెందిన యర్రం ఉమాదేవి తన భర్త కృష్ణకు రెండు కిడ్నీలు క్షీణించి మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో ఎస్.సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన కాళోజీ కళాక్షేత్రం

**-విస్తీర్ణం 4.2 ఎకరాలు**

**-కనువిందు జేసే విశాలమైన నాలుగు అంతస్తుల భవనం**

**-అహ్లాద వాతావరణంలో 95.548 చదరపు అడుగుల కళాక్షేత్రం**

**-ఆహుతుల వీక్షణకు 1127 సీట్లు**

**-రూ.95 కోట్ల వ్యయంతో నిర్మాణం**

**-నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 18 (తరంగాలు)** ఆయనొక రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం,హక్కులను నిలదీసిన ప్రజల మనిషి, సమాజాన్ని చైతన్యపరిచే కవిత్వాలు రాసిన ప్రజాకవి, పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ వాదులు యుగాలుగా గుర్తించుకునేందుకు కాళోజీ నారాయణరావు పేరున జ్ఞాపికగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ముస్తాబయింది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రమైన హన్మకొండ పట్టణం నడిబొడ్డులో ఉన్న హయగ్రీవా చారి మైదానం ప్రాంగణంలో సువిశాలమైన 4.2 ఎకరాల విస్తీర్ణంలో కళాక్షేత్రం నిర్మాణం చేశారు. ఈ క్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ నిరంతరం కొనసాగించి తద్వారా ప్రదర్శనలిచ్చే కళాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తారు. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కళాకారులకు వేదికగా నిలిచిన హైదరాబాద్ రవీంద్రభారతిని మించేలా ఓరుగల్లులో ఈ కళాక్షేత్రం ఐకాన్ గా నిలిచిపోనుంది. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చాక కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై ఫోకస్? పెట్టింది. ఏండ్ల నాటి నుంచి ఓరుగల్లు జిల్లా కళాకారులకు సరైన వేదిక లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని ఆయన పేరుతో కళాక్షేత్రం నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 సెప్టెంబర్ 9న శంకుస్థాపన చేశారు. 4.2 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఆ స్థలంలో 12,990 చదరపు మీటర్ల వైశాల్యంలో 4 అంతస్తుల భవనంలో,4 గ్రీన్ రూములు,12 గదులు, ఒక్కసారి 500 మంది కూర్చునే సామర్థ్యం ఉన్న స్టేజీని 100 ఫీట్ల పొడవు 27 ఫీట్ల వేడల్పుతో నిర్మాణం చేశారు. స్టేజీపై ఎల్ఈడీ స్క్రీన్,ఎల్ఈడీ ప్రొజెక్టర్‌ను కూడా ఏర్పాటు చేశారు. మొత్తానికి బ్రిటిష్ భవన ఆకృతిని కలిగిన విధంగా రవీంద్రభారతిని తలదన్నేలా కళాక్షేత్రాన్ని నిర్మించారు. ఇందులో కళలు,సాంస్కృతిక కళా ప్రదర్శలనకే కాకుండా వివాహాలు, ఇతర కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు ఉపయోగపడేలా ఆడిటోరియం నిర్మించారు.తొలుత క్షేత్ర నిర్మాణానికి రూ.50 కోట్ల వరకు ఖర్చవుతాయని అంచనా వేయగా, అందులో టూరిజం శాఖ రూ.10 కోట్లు,కుడా నుంచి రూ.40 కోట్లు మంజూరు చేశారు. దీంతో అప్పటి సీఎం ఆదేశాలతో కాళోజీ కళాక్షేత్రానికి పునాదులు పడ్డాయి. గత ప్రభుత్వంలో క్షేత్రం కేవలం సివిల్ పనులు జరుగగా కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి పనులు జరిగిపోయి ప్రారంభానికి సిద్ధమైంది.

**రవీంద్ర భారతికి ధీటుగా నిర్మాణం**

హైదరాబాద్?లోని రవీంద్రభారతి కంటే భిన్నంగా కాళోజీ కళాక్షేత్రానికి రూపుదిద్దారు. జీ ప్లస్ ఫోర్ మోడల్? బిల్డింగ్ పనులు చేపట్టి, పనులను మూడు దశల్లో పూర్తి చేసేందుకు నిర్ణయించారు. అందులో



మొదటి దశలో భాగంగా బిల్డింగ్? సూపర్ స్ట్రక్చర్ నిర్మాణ పనులలో కార్యాలయం,8 గదుల నిర్మాణం, రెండో దశలో ఇంటీరియర్, ఎలక్ట్రికల్ పనులు,మూడో దశలో ల్యాండ్ స్కేపింగ్, పాథ్? వే, పార్కింగ్ తదితర పనులతో పూర్తి చేశారు. అంతేగాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో 1,180 మందికి సరిపడా ఆడిటోరియం,ఆర్ట్ గ్యాలరీ, రిహార్సల్స్ రూం,ఫస్ట్ ఫ్లోర్? లో ప్రీ ఫంక్షన్స్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్,స్టోర్ రూమ్స్,రెండో అంతస్తులో లైబ్రరీ,ఆఫీస్,మూడు, నాలుగో అంతస్తులో ఫంక్షన్స్ హాల్స్, బాల్కనీ, టెర్రాస్,క్యాట్ వాక్ లాబీ తదితర ఫెసిలిటీస్? ఉండేలా అద్భుత ప్లాన్? తో పనులు చేపట్టారు.. నేడు (ఈ నెల 19న మంగళవారం) ముఖ్యమంత్రి చేతుల మీదుగా కళాక్షేత్రాన్ని ప్రారంభోత్సవం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# అయ్యా ముఖ్యమంత్రి సారు మా గోడు ఆలకించండి.

**-జర్నలిస్టుల కమిటీల పేర వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం.**

**-వరంగల్ గ్రేటర్ ప్రెస్ క్లబ్ నిర్వహణలో భారీ కుంభకోణాలు.**

**-కుంభకోణాలపై తూతూ మంత్ర చర్యలు.**

**-ప్రెస్ క్లబ్ నిర్వహణ పై ఆడిట్ ఎక్కడ.**

**-ప్రెస్ క్లబ్ నిర్వహణలో లక్షల్లో ఆదాయం**

**-సిక్స్ మెన్ కమిటీ ని ఎన్నుకున్నది ఎవరు.**

**-వారి గల అర్హత ఏంటి.**

**-నిజమైన జర్నలిస్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకరం.**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 18 (తరంగాలు)** వరంగల్ గ్రేటర్ ప్రెస్ క్లబ్ నిర్వహణలో గత కొద్ది కాలంగా భారీ అక్రమాలకు కుంభకోణాలకు కేంద్ర బిందువుగా మారింది ప్రెస్ క్లబ్ పై కొందరి యూనియన్ల పేరు చెప్పుకుంటూ గత దశాబ్ద కాలం నుండి పెత్తనం చెలాయిస్తూ ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వాళ్లు ప్రెస్ క్లబ్ నిర్వహణ చేస్తూ ప్రెస్క్ క్లబ్ మెంబర్షిప్ విషయంలో కేవలం వాళ్ళ ఆశావాదులకే తప్ప నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను అవకాశం ఇవ్వకుండా వారి కనుసైగల్లో నడిచే జర్నలిస్టులకే స్థానం కల్పిస్తూ గత శతాబ్దం నుండి వారు ఆడింది ఆట పాడింది పాటగా ప్రెస్ క్లబ్ నిర్మాణ చిన్నాభిన్నంగా తయారైంది.ప్రెస్ క్లబ్ నిర్వహణపై ప్రభుత్వం పట్టించుకోవడంతో ఇదే అదునుగా భావించిన కొందరు జర్నలిస్టుల నాయకులం అని చెప్పుకుంటూ విచ్చలవిడిగా వివరిస్తున్నారు ప్రెస్ క్లబ్ ఎలక్షన్ సమయంలో పోటా పోటీగా విచ్చలివిడిగా డబ్బులు సభ్యులకు ఆశ చూపుతూ విందులు వినోదాలు ఏర్పాట్లు చేస్తూ ప్రెస్ క్లబ్ ఎలక్షన్లకు వెళ్తున్నారంటే దాంట్లో ఎంతవరకు లాభం ఉన్నదో ఒకసారి ఆలోచించాల్సిన విషయమే. అధికారంలోకి ఏ ప్రభుత్వం వస్తే దానికి సంబంధించిన స్థానికుల నాయకులకు జోల పాడుకుంటూ జర్నలిస్టుల సమస్యలను పక్కనపెట్టి వాళ్ళ వ్యక్తిగత లాభపేక్షకే పని చేస్తున్నారే తప్ప నిజమైన జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయడం లేదని బహిర్గతం అవుతున్న విషయం.ఇప్పటికైనా గ్రేటర్ ప్రెస్ క్లబ్బులో జరుగుతున్న అక్రమాలను ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని దీని క్లబ్బు నిర్వహణ బాధ్యతలు కలెక్టర్ పర్యవేక్షణలో నడవాలని జర్నలిస్టులందరికీ సమాన న్యాయం చేకూరేలా చేయాలని బాధిత జర్నలిస్టులు కోరుకుంటున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో భాగ్య లక్ష్మి గ్రామక్య సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ తాల్లూరి నర్సింహా స్వామి,మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మధుకర్ రెడ్డి, రామరాపు రాము,ఈదునూరి ప్రభాకర్,వనం యాకంతం, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ప్రజావాణిలో 9 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్ 18, నవంబర్ తరంగాలు** జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గ్రెక్వాడ్ వైబవ్ రంగనాథ్ తెలిపారు. ఎస్పీ స్వయంగా ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని, ఆయా స్టేషన్ల అధికారులను ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 5 భూ సంబంధిత ఫిర్యాదులు,3 తగు న్యాయం కోసం, ఒక భార్యాభర్తల మధ్య వివాదానికి సంబంధించిన ఫిర్యాదు అందినట్టు తెలిపారు.ఈ ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, ఫిర్యాదు దారులకు న్యాయం జరిగేలా చూడటానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ అన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# బైరామల్ గూడ పాత గ్రామంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి పర్యటన.



**ఎల్.బి.నగర్, నవంబర్,18 తరంగాలు** చంపాపేట డివిజన్ పరిధిలోని బైరామల్ గూడ పాత గ్రామంలో నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల నేపథ్యంలో అట్టి ప్రదేశం నందు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక నాయకులు మరియు బస్తీవాసులచే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ఇక్కడ ప్రస్తుతం మళ్ళీ 8 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.గతంలో కూడా ఇక్కడ 8 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది.కావున అట్టి డ్రైన్స్ స్థానంలో 12 ఇంచులా డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి అక్కడ నుంచి అధికారులకు ఫోన్ చేసి డ్రైన్స్ సైజ్ పెంచాలని ఆదేశించారు.వారు కూడా ఒప్పుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.అట్టి పనుల నేపథ్యంలో ప్రజలు కూడా అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, చీర శ్రీనివాస్, బొంబాయి, ఉమ మహేశ్వర్, రాజు, కల్పన, అనసూయ, సతిరెడ్డి,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హలో బిసి చలో హైదరాబాద్

-ఈనెల 25న బీసీల సమరభేరి సభ
-బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(తరంగాలు)**
దేశవ్యాప్తంగా బీసీ కుల గణన ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాదులో రవీంద్రభారతిలో బీసీల సమరశంఖ వారం పూరిస్తున్నట్టు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత గౌరవం హోదా కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన అన్నారు అలాగే తెలంగాణలో త్వరలో జరిగే పంచాయతీ రాజ్ ఎన్నికలలో బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని అలాగే కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను 27% నుండి 56% కి పెంచాలని ఆయన అన్నారు అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాలు ప్రతి నియోజకవర్గంలో కొత్తగా ఐదు ఏర్పాటు చేయాలని అలాగే హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని అనే డిమాండ్లపై బీసీల సమరభేరి శంఖవరం ఉంటుందని ఆయన అన్నారు బీసీ నాయకులందరూ బీసీల సమరశంఖాహారానికి హాజరుకావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో.. ఎర్రబెల్లి గంగాధర్, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, సిద్ధం రాజు, బోయిన ఉపేందర్, హరి తదితరులు పాల్గొన్నారు

## పశు వైద్య శిబిరం



**జఫర్గడ్ నవంబర్ 18(తరంగాలు)**
మండలంలోని తమ్మ డపల్లి (ఐ)గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరంను ఉప్పుగల్ పశువైద్యాధికారి డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 56పశువులు రాగా 16 ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 3గెదేలకు కృత్రిమ గర్భధారణ 12గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయనైనది శిబిరంలో వి.ఏ.కొండేటి. కుమార్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు ,యం. డి.అయాస్ గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## ఉద్యోగ విజయాలతో మెరుస్తున్న కర్నాటి కోటయ్య

-27వ వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ సన్మానం



**మిర్యాలగూడ నవంబర్ 18 (తరంగాలు)**
శాంతినగర్ 27వ వార్డుకు చెందిన కర్నాటి కోటయ్య గత ఆరు సంవత్సరాల క్రితం సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది హైదరాబాద్ మలక్‌పేటలో తన విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో ట్రెజరీ డిపార్ట్మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సంపాదించి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 27వ వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ కోటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయభాస్కర్ మాట్లాడుతూ, కోటయ్యలాంటి యువత ఉద్యోగ విజయాల ద్వారా తమ వార్డుకు గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని, వారి కృషి ప్రతిభ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానికులు, శాంతినగర్ యువత పాల్గొని కోటయ్య విజయాన్ని ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వార్డు కౌన్సిలర్ ఉదయభాస్కర్ పాత్రపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

-సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఏఐఎఫ్ డిఎస్ నల్గొండ జిల్లా కమిటీ



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 18(తరంగాలు):**
నల్లగొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కాశి,ఏఐఎఫ్‌డివై జిల్లా అధ్యక్షుడు వస్కుల కిరణ్ మాట్లాడుతూ త్రిపురారం ఆల్ఫా స్కూల్‌లో ఒకటవ తరగతి విద్యార్థిని హోంవర్క్ చేయలేదని టీచర్ కర్రతో కొట్టడం జరిగిందని, దాంతో విద్యార్థిని తీవ్రంగా గాయపడిందని తెలిపారు. తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించినప్పటికీ,వారిని వెటకారంగా సమాధానాలు ఇచ్చారని,ఇదే పరిస్థితి గతంలో కూడా పునరావృతమైందని చెప్పారు. స్కూల్ యాజమాన్యం పిల్లలపై దౌర్జన్య చర్యలు, గుంజులు తీయడం, స్కూల్ షూ లేకపోతే రూ. 50, యూనిఫాం లేకపోతే రూ. 100, హోంవర్క్ చేయనప్పుడు డబ్బులు వసూలు చేయడం లాంటివి జరుగుతున్నాయని విద్యార్థులు వెల్లడించారని పేర్కొన్నారు. స్థానిక ఎంఈఓ రవినాయక్ స్కూల్‌లో జరుగుతున్న అన్యాయాలను ధృవీకరించారని,అయితే ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించకుండానే స్కూల్ యాజమాన్యం విద్యార్థులను హాస్టల్‌లో ఉంచి డబ్బులు వసూలు చేస్తూ,సరైన వసతులు కల్పించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మానియేల్, జిల్లా నాయకులు సుజంధర్, ప్రశాంత్, రమేష్,ప్రసాద్,రాజు పాల్గొన్నారు.

## బీసీ లకు క్రీమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి


-బీసీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన రాపోలు పరమేశ్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(తరంగాలు):**
బీసీ లకు క్రీమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని లేదా దాని పరిమితిని 8 లక్షల నుండి 30 లక్షల కు పెంచాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ సూచించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో పాల్గొని బీసీ ఉద్యోగుల సమస్యలను చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాపోలు పరమేశ్ మాట్లాడుతూ,సమగ్ర కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం బీసీ లకు విద్యా మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల మాదిరిగా బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉపాధ్యాయులకు పైచదువుల కోసం వేతనం కలిగిన సెలవులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా, సావిత్రి భాయ్ పూలే జన్మదినం జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు నష్టం కలిగిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను సమీక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధి నుండి బీసీ లను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రణదేవ్, గౌరవ సలహాదారుడు శంకర్ ముదిరాజ్, సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

-స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు..



**జాఫర్ ఘడ్,నవంబర్ 18(తరంగాలు):**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) జఫర్ ఘడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు క్వింటాల్ సన్నారకా ల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్న సందర్భంగా జాఫర్ ఘడ్ మండల కేంద్రాల్లో ఏర్పాటు సంబరాల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కర్ణకార్ రావు, ఎఎంసి చైర్మన్ లావణ్య - శిరీష్ రెడ్డి,వైస్ చైర్మన్ ఐలయ్య, పాక్స్ వైస్ చైర్మన్ నర్సింగం,డైరెక్టర్లు,వివిధ శాఖల అధికారులు,రైతులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్స్ పంపిణీ



**జఫర్గఢ్ నవంబర్ 18(తరంగాలు):**
మండలం లోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశానికి లయన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షుడు మహ్మద్ దస్తగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వరంలో వేలాది క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అదే కోవలో శివునిపల్లి క్లబ్ కూడా అనేక సేవా కార్యక్రమాలుచేస్తున్నదన్నారు. ప్రధానోపాధ్యాయులు శారోన్ మాట్లాడుతూ .. మా పాఠశాల లో లయన్స్ క్లబ్ శివునిపల్లి ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులుమాధవీలత,అయితకృష్ణమోహన్,హరిత,ఉదయశ్రీ, వాణి,సరోజ,లక్ష్మీప్రసన్న, మాల్యా,చిలువేరు వెంకటేశ్వర్లు, మధుకర్, విజయలక్ష్మి, అంకేశ్వరపు హరిప్రసాద్, సీఆర్పీబాబు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ కన్వీనర్ గా నాగేశ్వరరావు యాదవ్

-సన్మానించి,అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 18(తరంగాలు):**
బీసీ కులాల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్ గా నియమితులైన గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ను సన్మానించి,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ కులాలన్నీ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని,అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు బీసీలకు టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నాయని అందుకే మనం ఎన్నికలప్పుడు పార్టీలకతీతంగా ఐక్యమత్యంగా ఉండి మన ఓటు మన బీసీలకే వేసుకొని మన సత్తా చాటాలన్నారు. అప్పుడే ఈ అగ్రవర్ణ పార్టీలు మన బీసీలను చూసి భయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య,భూపతి నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మహాదేవ్ శాస్త్రిగా మోహన్‌బాబు

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబు లుక్ షేర్ చేశాడు. ఇందులో మహాదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక–గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# డూప్ లేకుండానే యాక్షన్ సీన్స్ చేస్తానంటోన్న తాప్సీ..

తాప్సీ పన్నూ. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరంలేని పేరు. ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది ఈ అందాల ముద్దుగుమ్మ.ఆ తర్వాత టాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ అందుకుంది. కానీ కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యింది. ఇప్పుడు అక్కడే సినిమాలు చేస్తుంది.ప్రస్తుతం తాప్సీ కాంధారి చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో ఆమె ఎలాంటి డూప్ లేకుండా సొంతంగా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నట్లు సమాచారం. కిడ్నాపైన తన కూతురిని కాపాడుకునేందుకు ఓ తల్లి చేసే పోరాటం ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తుండగా.. కథా పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తాప్సీ మొదటిసారి తల్లి పాత్రలో కనిపించనుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా తాప్సీ ఫోటోస్ వైరలవుతున్నాయి

# ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది

## నయనతార


నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది. ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్–ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించుకోనిద్దాం" అని బదులిచ్చారు. ఆర్జే బాలాజీ కోలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా కనిపించారు. 'స్పైడర్'తో తెలుగువారికి చేరువయ్యారు. 'ముక్తి అమ్మన్'తో మెగా ఫోన్ పట్టారు. తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా హిట్ అందుకున్నారు.ఈ చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా విడుదలైంది. ఆ తర్వాత 'వీట్ల విశేషం' అంటూ సత్యరాజ్‌తో ఓ మూవీ తీసి విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఆయన సూర్య 45 కోసం వర్క్ చేస్తున్నారు. త్వరలో చిత్రీకరణ మొదలవుతుంది.






# తేజ సజ్జా మిరాయిలో బాహుబలి యాక్టర్..

హనుమాన్ ఫేం తేజసజ్జా హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి . కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ సుందరి రితికా నాయక్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. కాగా ఈ ప్రాజెక్టులో మరో టాలెంటెడ్ యాక్టర్ భాగం కాబోతున్నాడట.తాజా టాక్ ప్రకారం మిరాయిలో బాహుబలి యాక్టర్ రానా దగ్గుబాటి కీలక పాత్రలో నటిస్తున్నాడన్న వార్త బయటకు వచ్చింది. త్వరలోనే రానాకు సంబంధించిన సన్నివేశాలను షూట్ చేయబోతున్నారని ఇన్ సైడ్ టాక్. రానా ఎంట్రీపై మేకర్స్ అధికారిక ప్రకటన కూడా చేయనున్నారని తెలుస్తోంది. ఇదే నిజమైతే మరి కార్తీక్ దండు భళ్లాల దేవుడిని ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్‌లో మెరువనుందని తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ చేసిన మంచు మనోజ్ మిరాయి లుక్ సినిమాపై హైప్ పెంచుతోంది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. గౌరా హరి సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2025 ఏప్రిల్ 18న 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



# ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975–77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**